నాళేశ్వరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాళేశ్వర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫైలేరియా వ్యాధి ప్రబలకుండా రక్త పరీక్షలను వైద్య సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరీన్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫైలేరియా (బోదకాలు) వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్ధారణకై రక్త పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఉపాధ్యాయులు సంతోష్, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఇన్‌చార్జి సీపీగా సీహెచ్ ప్రవీణ్‌కుమార్

- నిర్మల్ ఎస్పీకి అదనపు బాధ్యతలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్.నాగరాజు ఉద్యోగ విరమణ పొందడంతో ఇన్‌చార్జి సీపీగా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ ప్రవీణ్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



నాగరాజు నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రవీణ్‌కుమార్




టోల్ షాక్..

- 5 నుంచి 10 శాతం పెంచిన కేంద్రం
- రవాణా రంగంపై తీవ్ర ప్రభావం
- ఇప్పటికే పెట్రో ధరలతో ఆకాశాన్నంటిన నిత్యావసరాలు
- తాజాగా టోల్ బాదుడుతో మరింత ప్రియం

నవతెలంగాణ-భిక్కనూర్/డిచ్‌పల్లి

నేటి నుంచి జాతీయ రహదారులపై వాహనాలు తిరగలంటే టోల్ 'షాక్' తగలనుంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపడంతో నిత్యావసరాల ధరలు కొండెక్కాయి. తాజాగా టోల్ ధరలు 5 నుంచి 10 శాతం మేరకు కేంద్రం పెంచడంతో ధరలు మరింత పెరగనున్నాయి. నేటి నుంచి పెంచిన టోల్ ధరలు అమల్లోకి రానున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇందల్‌వాయి, భిక్కనూర్‌తో పాటు పిట్లంలో జాతీయ రహదారులపై టోల్ ప్లాజాలు ఉన్నాయి. తాజా ధరల పెరుగుదలతో ఉమ్మడి జిల్లా వాసులపై తీవ్ర భారం పడనుంది. నిత్యావసర సరుకుల ధరలు పెరగనున్నాయి.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మూడు టోల్ గేట్‌లు ఉన్నాయి. ప్రధానంగా 44వ జాతీయ రహదారిపై ఇందల్‌వాయి, భిక్కనూర్‌తో పాటు 161వ జాతీయ రహదారిపై పిట్లంలో టోల్ ప్లాజాలు ఉన్నాయి. కాగా టోల్‌ప్లాజా వద్ద ప్రస్తుతం వసూలు చేస్తున్న ధరపై అదనంగా ఏకంగా 5 నుంచి 10 శాతం ధరలు పెంచింది.



New Toll Fee Rates applicable from 1st April-2023,Bhiknoor Toll Plaza.

Vehicle category	Single	Return	Monthly	Local
CAR	90	135	3020	45
LCV	145	220	4880	75
BUS OR TRUCK	305	460	10225	155
THREE AXLE COM.VEHICLE	335	500	11155	165
HCM	480	720	16035	240
OVERSIZED	585	880	19520	295

కొత్తధరల పట్టిక ఏర్పాటు

ఇందల్‌వాయిలో ప్రతిరోజూ సగటు 14 వేల నుంచి 15 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిలో 60 శాతం మేర కార్లు ఉండగా, మిగతా 40 శాతం బస్సులు, ట్రాక్టర్‌లు, ట్రక్కులు, భారీ వాహనాలు ఉన్నాయి. ప్రస్తుతం కారు సింగిల్ ట్రిప్‌కు 80 రూపాయలు, 24 గంటల్లోగా తిరిగి వెళ్తే రూ.120 వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ ధర రూ.85కు చేరగా.. అప్ అండ్ డౌన్ 130 రూపాయలకు పెరిగింది. అదే విధంగా బస్సులు, లారీలకు సింగిల్ ట్రిప్ 275 నుంచి రూ.290లకు, డబుల్ ట్రిప్ 415 నుంచి 435 రూపాయలకు పెరిగింది. వీటితో పాటు భారీ వాహనాలకు సైతం ధరలు పెంచారు. దీంతో పాటు మంత్లీ పాస్‌ల ధరలు సైతం పెరిగాయి. ఒక్క హైదరాబాద్ నుంచి నిజామాబాద్ చేరుకునేందుకు మూడు చోట్ల టోల్ చెల్లించాల్సి ఉండటంతో రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది.

ఇక భిక్కనూర్ మండలంలోని టూల్‌గేట్ నుంచి 1500 నుంచి 2000 వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కారుకు 85 రూపాయలు టోల్ వసూలు చేయగా ప్రస్తుతం 90 రూపాయలు పెరిగింది. 24 గంటల లోపు తిరిగి టోల్ ప్లాజాను దాటిన కార్లకు 130 రూపాయలు ఉండగా ప్రస్తుతం 135 రూపాయలకు పెంచారు. తేలికపాటి వాహనాలు అయిన మినీ బస్, బస్సులు, లారీలు, ట్రక్కులకు 20 రూపాయల నుండి 60 రూపాయల వరకు చార్జీలు పెరిగాయి.

ప్రతి సంవత్సరం టోల్ చార్జీలు పెంచడం ఏమో గాని టోల్ చార్జీల భారం మధ్యతరగతి, నిరుపేద తరగతి కుటుంబాలపై పెను భారం పడుతుంది. నిత్యవసర సరుకులను సరఫరా చేసే ట్రాన్స్ పోర్ట్ లారీల యజమానులు ట్రాన్స్ పోర్ట్ చార్జీలు పెంచడం, కార్ టాక్సీలు, బస్ చార్జీలు పెంచడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

హైవే అథారిటీ ఆదేశాల మేరకే..

ఇందల్‌వాయి టోల్‌ప్లాజా మేనేజర్ వీరబాబు



నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు కేంద్రం ఢిల్లీ నుండి వచ్చిన ప్రకారమే వాహనాలకు సంబంధించిన టోల్ వసూలు చేపడుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు ట్యాగ్‌లను పంది ఉంచుకోవాలి. ఒక్కసారి వెళ్లినా రెండంతలు కట్టాల్సి వస్తుంది. జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాం.

భారంగా మారుతున్న టోల్

సంతోష్ (ట్యాక్సీ డ్రైవర్)



ప్రతి సంవత్సరం టోల్ టాక్స్ పెరగడం కారణంగా సామాన్యులపై టోల్ ప్లాజా భారం పడుతుంది. కిరాయి వెళుతున్న సమయంలో కిరాయిలో సగం టోల్ ప్లాజాకే చెల్లించాల్సి వస్తుంది. టోల్ ప్లాజా దోపిడి అరికట్టి వాహనదారుల భారం తగ్గించాలి.

నిజామాబాద్‌లో పసుపు 'బోర్డు'

- ఎంపీ అరవింద్ ఇదే తెచ్చారంటూ 'పచ్చని' ఫ్లెక్సీబోర్డులతో ఎద్దేవా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటైంది. ఎంపీ అరవింద్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అనుకుంటే మీరు 'పసుపులో' కాలేసినట్టే. ఎంపీ అరవింద్ దృష్టిలో పసుపు బోర్డులు ఇవే అంటూ పచ్చని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ నగరంలోని ప్రధాన కూడళ్లల్లో, రద్దీ ప్రాంతాల్లో గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం ఏర్పాటు చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది.

వివరాలు మెయిన్‌లో..

సీపీ భావోద్వేగం

- కారును తాడుతో లాగి వీడ్కోలు పలికిన సిబ్బంది

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఉద్యోగ విరమణ సందర్భంగా సీపీ నాగరాజు భావోద్వేగానికి గురైయ్యారు. కుటుంబీకులతో కారులో కూర్చోగా.. సిబ్బంది తాడుతో లాగి పోలీస్ కమిషనర్‌కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిబ్బంది తనపై చూపుతున్న ఆప్యాయతకు సీపీ ఒక్కసారిగా భావోద్వేగానికి గురైయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన 15 నెలల పాటు సిబ్బంది ఎంతో చక్కగా, నీతినిజాయితీగా పని చేశారని అన్నారు.



సిబ్బంది సహకారంతో విధులు నిర్వహించా

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కె.ఆర్. నాగరాజు(ఐపీఎస్)కు ఆర్మడ్ రిజర్వు పోలీస్ సిబ్బంది నుండి వీడ్కోలు పరేడ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముందుగా పోలీస్ కమిషనర్ నాగరాజు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పర్యవేక్షణ చేశారు. తదుపరి పరేడ్ మార్చ్ నిర్వహించి సమీక్షక్రమంలో గౌరవవందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది సహకారంతో విధులు నిర్వహించానన్నారు. అందరి సహకారం, ప్రోత్సాహంతో విధులు నిర్వహించానని తెలిపారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (ఏఆర్) పి. గిరిరాజు, అదనపు డీసీపీ (హెూమ్ గార్డ్స్), పరిపాలన అధికారి జి.మధుసుదన్‌రావు, ఏఆర్ ఏసీపీలు ఎమ్. కిరణ్ కుమార్, ఎన్. సంతోష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐ, ఆర్మడ్ రిజర్వు సిబ్బంది, హెూమ్ గార్డు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుంతను పూడ్చారు

- నవతెలంగాణ ఎఫెక్ట్



జేసీబీతో గుంత పూడ్చివేత

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నవతెలంగాణ పత్రికలో గురువారం ప్రచురితమైన మిషన్ భగీరథ 'గుంతలు తవ్వారు...వదిలేశారు' అనే శీర్షికతో మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతుల కోసం తవ్వి పూడ్చడం మరిచారు. పైప్‌లైన్ మరమ్మతు కోసం కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా రోడ్లను తవ్వి పైపులను అమర్చారు. కానీ పైపులను అమర్చిన తర్వాత ఆ గుంతలను పూడ్చకుండా అలాగే వదిలేశారు. గుంతలతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విసయంపై నవతెలంగాణలో కథనం రావడంతో మిషన్ భగీరథ అధికారులు స్పందించిన శుక్రవారం గుంతను పూడ్చివేశారు.

విండోలో పారదర్శకానికి తూట్లు

- సంఘానికి సుమారు మూడు కోట్లు పెనాల్టీ
- లబోదిబోమన్న సంఘ సభ్యులు.. 13కి సభ వాయిదా

నవతెలంగాణ-కోటగిరి



మహాజన సభలో మాట్లాడుతున్న సభ్యులు

కోటగిరి ఉమ్మడి మండలంలోని పోతంగల్ విండోలో 84వ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘంలో జరిగిన అవకతవకలపై సంఘ సభ్యులు సహకార సంఘం కార్యదర్శి భరత కుమార్ నిలదీశారు. సమాధానం చెప్పలేకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రెండు కోట్ల రూపాయలు ఐటీ టాక్స్ 2011 నుండి 2021 వరకు, 90 లక్షల రూపాయలు సేల్స్ టాక్స్ వారి బ్యాంక్ ఖాతాలో నుండి డైరెక్ట్ గా తీసుకొని బ్యాంక్ ఎకౌంటు స్తంభించడంతో పలుసార్లు నోటీసులు అందజేసినప్పటికీ సెక్రటరీ నిర్లక్ష్యం సంఘ సభ్యులు కష్టపడి న సొసైటీ సంపద ఆవిరైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసిసిబి డైరెక్టర్ విండో చైర్మన్ శాంతేశ్వర్ పటేల్ సొసైటీలో జరగడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. హెచ్ఆర్ కింద సంఘ సభ్యుల అనుమతి లేకుండా తీర్మానం చేయడంపై సభ్యులు నిలదీశారు. సంఘ అభివృద్ధికి పాటుపడవలసిన డైరెక్టర్లు నిర్లక్ష్య ధోరణి మూడు కోట్ల పెనాల్టికి కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు కోట్ల రూపాయలే కాకుండా 7 లక్షల రూపాయలు తౌడు సంబంధించి, 7 లక్షల రూపాయల ప్రావిడెంట్ ఫండ్ పెనాల్టీ, 12 లక్షల రూపాయలు బ్యాంకు లోను, హెచ్ఆర్ పాలసీపై సమావేశం వాడి వేడిగా జరగడంతో సమాధానం చెప్పలేక సెక్రెటరీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయారు. మార్చి 31 వరకు జరిగిన లావాదేవీలు, ఆదాయ వ్యయాలపై ఏప్రిల్ 13వ తారీఖున అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని సభ్యులు తీర్మానించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పవన్, ఇండో డైరెక్టర్లు విజయ పటేల్, లింగప్ప, కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శంకర్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత

ముమ్మాటికీ కక్ష సాధింపు

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాహుల్ గాంధీ పై అనార్హత వేటు ముమ్మాటికి కక్ష సాధింపు అని నరేంద్ర మోడీపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విరుచుకుపడ్డాడు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేస్తే దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ సమగ్రతను కాపాడడానికి ఈ దేశాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని, కానీ ఇప్పుడు దేశంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ నియంతృత్వ ధోరణితో పాలన కొనసాగిస్తున్నారని, దేశాన్ని విచ్ఛిన్నం కాకుండా ఏకం చేయడానికి ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని దానికి ప్రజల నుండి వచ్చిన స్పందనను జీర్ణించుకోలేక నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నాడని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలు బాగుపడడానికి కావలసిన ఒక్క పని కూడా చేయకుండా, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని దేశానికి తీసుకురావడంలో విఫలం అవ్వడమే కాకుండా బడా వ్యాపారవేత్తలైన అదానీ, అంబానీలకు, లలిత్ మోడీ, నీరవ్ మోడీ లకు అండగా నిలిచే విధంగా బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రజాస్వామ్య వాదులంతా ఐక్యంగా ఉండాలని ,ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులందరి అండదండలు కావాలని జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు మానాల మోమన్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, పిసిసి సీనియర్ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి ,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, జగిత్యాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ముప్ప గంగారెడ్డి, నీరడ్డి భాగ్య, విక్కీ యాదవ్ ,వేణు రాజ్ ,రాజ నరేంద్ర గౌడ్, రామర్తి గోపి, విపుల్ ,జావిద్ అక్రమ్, రేవతి, గడుగు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో మరింత అభివృద్ధి

- పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-భిక్కనూర్



రిబ్బన్‌కట్ చేస్తున్న విప్

చిన్న గ్రామాలను కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని, గ్రామస్తులు అందరూ ఐక్యంగా ఉండి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని విప్ గంపగోవర్ధన్ సూచించారు. మండలంలోని కాచాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, పల్లె దవఖాన, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, భారతదేశంలో ఎక్కడ లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్, ప్రతి గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలన్న ఉద్దేశంతో కోట్లాది రూపాయలు గ్రామాల అభివృద్ధికి మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మా నాగభూషణం గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ ప్రేమ్ కుమార్, గ్రామ సర్పంచ్ సులోచన సుదర్శన్, డిసిసిబి డైరెక్టర్ కిష్ట గౌడ్, ఉప సర్పంచ్ సిద్ధా గౌడ్, గ్రామ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రాజాగౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యురాలు సుల్తానా, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రామచంద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాలకిషన్, మహిళా విభాగం అధ్యక్షురాలు భాగ్య, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి అనంతరావు, మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మనాన్న.. క్షమించండి

మెడికో స్టూడెంట్ సూసైడ్

నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ఘటన



రోధిస్తున్న తోటి మిత్రులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

'అమ్మనాన్న.. అన్నయ్య క్షమించండి. ఫార్మ పేపర్ 1కు ముందే ఇలా చేద్దామనుకున్నా. కానీ తోటి మిత్రులు, మేడం డిస్టర్బ్ అవుతారని చేసుకోలే. సాయి నువ్ యూఎస్ నుంచి వచ్చి ఇక్కడే ఉండు' అంటూ మెసెజ్ పెట్టి మెడికల్ విద్యార్థి సూసైడ్ చేసుకున్నాడు. ఈ ఘటన నిజామాబాద్ మెడికల్ కాలేజీలో శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసులు, విద్యార్థుల వివరాల మేరకు.. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎం. సనత్(21) నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు.

వివరాలు మెయిన్‌లో..

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ

మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సుంకెట కతర్ గంగాధర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకర్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బషీరాబాద్, వడ్యాట్ గ్రామాలకు వెళ్లే కూడలి వద్ద ఈ వేసవికాలన్నీ దృష్టిలో పెట్టుకొని బాటసారుల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం బషీరాబాద్ సర్పంచ్ సక్కారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ తల్లిదండ్రుల స్మారకర్థం ఈ వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన గంగాధర్ ను సర్పంచ్ తో పాటు పలువురు అభినందించారు. కార్యక్రమంలో కతర్ గంగాధర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముఖేష్, రమేష్, బాలసాగర్, బాశెట్టి గంగాధర్, గండోరు, నాగేష్, దేవేందర్, అశోక్, సునీల్, మిలినియం యూత్ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫైలేరియా పరీక్షలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని చక్రవర్తి విద్యానికేతన్ పాఠశాలలో ట్రాన్స్ మిషన్ అసెస్మెంట్ సర్వే నిర్వహించి విద్యార్థులకు ఫైలేరియా టెస్టులు నిర్వహించినట్లు ఫైలేరియా ఇన్చార్జి మురళీధర్ శుక్రవారం తెలిపారు. చక్రవర్తి విద్యానికేతన్ పాఠశాలలోని ఆరు, ఏడు సంవత్సరాల వయసుగల 44 విద్యార్థులకు బోదకాల టెస్టులు నిర్వహించగా నెగిటివ్ వచ్చినట్టు ఏఎన్ఎం సరిత తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల లిస్టును పంపగా ఫైలేరియా టెస్టుకు చక్రవర్తి విద్యానికేతన్ పాఠశాలను ఎంపిక చేయడంతో మండలంలో చక్రవర్తి విద్యానికేతన్ పాఠశాలలో మాత్రమే విద్యార్థిని విద్యార్థులకు ఫైలేరియా టెస్టులు నిర్వహించినట్టు ఏఎన్ఎం సరిత పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు శంకర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిప్రి గ్రామంలో పోషణ పక్వాడ

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని పిప్రి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎసిడిపిఓ జ్యోతి, సిడిపిఓ భార్గవి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, శిశువులకు అన్న ప్రాసన్న, సామూహిక శ్రీమంతాలు నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆశాపురం దేవి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సురేష్, అంగన్వాడి టీచర్లు రాణి, గంగుబాయి, సరోజ, నాగమణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

బలగం సినిమాను ప్రదర్శిస్తే చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

చట్ట విరుద్ధంగా బలగం సినిమాను ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో బలగం సినిమాను ప్రొజెక్టర్ పెట్టి బహిరంగ ప్రదేశంలో ప్రదర్శిస్తున్నారని తెలిసిందని పేర్కొన్నారు. ఇలా చేయడం చట్టరీత్యా నేరం కావున ఎవరైనా గ్రామాల్లో బలగం సినిమాను ప్రదర్శించిన యెడల చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని వివరించారు.

బాలుడి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని గోల్ బంగ్లా ప్రాంతంలో నివసించే పికిల్ సిద్ధార్థ (17) బాలుడు శుక్రవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గోల్ బంగ్లాకు చెందిన సిద్ధార్థ గత కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయాడు. దీంతో తల్లి సిద్ధార్థను ఇంట్లో ఉంచి బీడీ ప్యాకింగ్ చేసేందుకు వెళ్ళింది. మధ్యలో సిద్ధార్థకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. అనుమానం వచ్చి ఇంటికి వచ్చి చూడగా హాల్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు తెలిపారు.

వరికి తెగుళ్లు.. రైతుకు దిగులు

- పత్తాలేని అధికారులు
- మెడ విరుపు, మొగిపురుగుతో అన్నదాతల్లో ఆందోళన
- 40శాతం పంటకు నష్టం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెగుళ్ళతో వరి పంట నేలవాలుతోంది. తెగుళ్లతో పంట నష్టం తీవ్రంగా వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు 10,291 ఎకరాల్లో యాసంగి వరి పంట సాగవుతుంది. పంట వేసిన కొద్ది రోజుల నుండే పంటలను తెగుళ్ళు ఆశించడం మొదలైంది. పిలక దశలో అగ్గి తెగుళు ఆశించడంతో పంటకు ఆదిలోనే ఇబ్బందులు మొదలయ్యాయి. అగ్గి తెగుళుతో రైతులు ఆందోళన చెందారు. ఇప్పుడు వరి పంటకు మెడ విరుపు, మోగి పురుగు తెగుళు సోకడంతో పంటలు నేలవాలుతున్నాయి. 20 రోజుల నుండి మెడ విరుపు, మొగి పురుగుతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. వరి పంట ఈనే దశలో మెడ విరుపుతో పంట నేలవాలుతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. మెడ విరుపు తెగుళు నివారణకు రైతులు పురుగు మందులు పిచికార చేసిన తెగుళు ఉధృతి మాత్రం తగ్గడం లేదు.ఈ తెగుళు మూలంగా సుమారు 15 నుండి 20శాతం మేర పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు అంటున్నారు. అదేవిధంగా మొగి పురుగు తెగుళు మూలంగా 20శాతంకు పైగా పంట నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు తెగుళ్ళ కారణంగా వరి పంటకు 35 నుండి 40శాతం నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. తెగుళ్ళతో పంటలు నష్టపోతున్నమని అన్నదాతలు ఆందోళనలో ఉన్న అధికారులు కనీసం పంటలను పరిశీలించడానికి రావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పొలాస, రుద్రూర్ డాట్ సెంటర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు వచ్చి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ప్రస్తుతం వ్యవసాయ శాస్త్రవేత్తలు కూడా ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని రైతులు మండిపడుతున్నారు. ఉత్తర తెలంగాణ వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా పంటల సాగుపై అవగాహన సదస్సులకు, విజ్ఞాన సందర్శనలకు రుద్రూర్, పొలాస పరిశోధన కేంద్రాల అధికారులు పరిశోధన కేంద్రాలు ఉన్న పరిసర ప్రాంత రైతులను మాత్రమే కార్లలో తీసుకు వెళ్తున్నారే తప్ప దూర ప్రాంత రైతులను పరిశోధన కేంద్రాల అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేస్తే నష్టాలే మిగులుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తెగులు సోకిన వరిపొలం



మెడికో విద్యార్థుల ఆత్మహత్యలపై ఆర్థిక శాఖ మంత్రితో కమిటీ వేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మృతదేహాన్ని పరిశీలిస్తున్న విగ్నేష్

మెడికో విద్యార్థుల ఆత్మహత్యలపై ఆర్థిక శాఖ మంత్రితో కమిటీ వేయాలని, మెడికో విద్యార్థి సనత్ మరణం బాధాకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని మెడికల్ కళాశాల ఆత్మహత్యలకు నిలయంగా మారుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మెడికో రెండవ సంవత్సరం చదువుతున్న సనత్ ఆత్మహత్యపై విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. మెడలో స్టెతస్కోప్ వేసుకోవాల్సిన మెడికల్ విద్యార్థులు ఉరితాళ్లను బిగించుకోవడం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వారి బందం మెడికల్ కళాశాలలను సందర్శించి విద్యార్థులకు ధైర్యాన్ని అందించాలని అన్నారు. ఇలాంటి ఘటనలను జరగకుండా ప్రభుత్వం పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని తెలిపారు. మెడికల్ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఎస్ఎఫ్ఐగా హితవు పలికారు.

చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్, ఎస్ఐ



చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్, ఎస్ఐ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రం బస్టాండులో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, ఎస్సై శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన జీజే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు పిప్పర గంగాధర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ జక్కం చంద్రకళ, ఎస్సై శ్రీకాంత్ హాజరై చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పిప్పర గంగాధర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలకిషన్ , ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి మరియా సతీష్ , సొసైటీ చైర్మన్ గంగారెడ్డి , మాజీ ఎంపీపీలు అనంతరెడ్డి, అప్పల రాజన్న, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోజన , మాజీ ఎంపిటిసి నర్సారెడ్డి, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డుపనులు ప్రారంభించిన ఎంపీపీ, నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలో ఎంపీపీ భానోత్ అనూష ప్రేమ్ నాయక్,, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మీసాల మధుకర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ మండలం ధర్మారం తండాలో 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధరంశోత్ గంగారాం నాయక్, ఎంపీటీసీ మంత్రి శైలజ రవీందర్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వసంతరావు, ధర్మారం గ్రామ సర్పంచ్ అన్నం సునీత రామ్ గోపాల్ రెడ్డి, ధర్మారం తండా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివలాల్ ,మల్లారం పార్టీ అధ్యక్షులు గాజుల శంకర్ మల్లారం యూత్ అధ్యక్షులు లక్ష్మణ్, ధర్మారం తండా గ్రామం పెద్దమనుషులు సంతోష్, సామ్యా నాయక్, భీమా తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ గంగారెడ్డి

నవతెలంగాణ-సిరికొండ

రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు సకాలంలో చెల్లిస్తేనే సంఘం అభివృద్ధి చెందుతుందని, సకాలంలో చెల్లించాలని చైర్మన్ మైలారం గంగారెడ్డి కోరారు. శుక్రవారం మహజన సభ నిర్వహించారు. ముందుగా సీఈఓ ఆలీ ఆదాయ, వ్యయాలను వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే తిరిగి నూతనంగా రైతులకు రుణాలు అందించే అవకాశం ఉంటుందని, అదేవిధంగా దీర్ఘకాలిక రుణాలకు చెల్లించే వడ్డీలో 30శాతం రాయితీ సమయం మించిపోయిందని, తిరిగి 30శాతం రాయితీ వర్తించే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. సొసైటీ లాభాల్లో నడిస్తే అన్ని గ్రామాల్లో గిడ్డంగుల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిలిప్, డైరెక్టర్లు రమేష్, గంగాధర్, చిన్నారెడ్డి ,సంతోష్ రెడ్డి, నర్సయ్య, గోవింద్, శ్రీలత, నరసింహారెడ్డి, గంగవ్వ, లింగం, బాబన్న, సిబ్బంది భూపతిరెడ్డి, రాజారెడ్డి, నీలేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీలకు 10 లక్షల నగదు ప్రోత్సాహం

హైదరాబాద్‌కు తరలిన సర్పంచులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/కమ్మర్‌పల్లి

ఇటీవల ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందిన గ్రామ పంచాయతీలకు 10 లక్షల నగదు ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్నట్టు జిల్లా పంచాయతీ అధికారి జయసుధ తెలిపారు. మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన సర్పంచ్ పద్మ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సమావేశానికి శుక్రవారం వెళ్లారు. నిజామాబాద్ జిల్లా నుండి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందిన సర్పంచులు జిల్లా పంచాయతీ అధికారి జయసుధ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులో శుక్రవారం హైదరాబాదులోని జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందిన సర్పంచులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడుతూ.. ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందిన సర్పంచ్లు ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాతో పాటు అన్ని జిల్లాల ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు పొందిన సర్పంచులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలో జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందిన సర్పంచులు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుండి హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. మండలంలోని హాసా కొత్తూర్ జాతీయ సుపరిపాలన విభాగంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు సాధించింది. కమ్మర్ పల్లి కి స్వయం సమద్ధి మౌలిక సదుపాయాలు కల్పనలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు వచ్చింది. ఈ గ్రామాల సర్పంచులు ఏనుగు పద్మ రాజేశ్వర్, గడ్డం స్వామి కలెక్టర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులతో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నారు. అయితే రాష్ట్రస్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో పాల్గొనేందుకు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు పొందిన సర్పంచులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. అందులో భాగంగా కమ్మర్ పల్లి మండలం నుండి హాసా కొత్తూరు సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్, కమ్మర్ పల్లి సర్పంచ్ గడ్డం స్వామి జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కు తరలి వెళ్లారు.

సింగంపల్లిలో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



సర్టిఫికెట్లు అందుకున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దాస్‌నగర్ సమీపంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సింగంపల్లి తాండ గ్రామంలో ఏడు రోజులుగా నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సింగం పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సర్పంచ్ గంగాధర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఏడు రోజులుగా చేసిన వివిధ సేవా కార్యక్రమాలను కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి లీడర్స్ గా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. లావణ్య విద్యార్థుల సేవలను, గ్రామస్తులకు చదువు, ఉద్యోగ అవకాశాలపై, ఆరోగ్య పరిరక్షణ గురించి సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించినందుకు అభినందిస్తూ సర్టిఫికెట్స్, మోమెంటోస్ ప్రదానం చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ గ్రామ సేవకులను వారు గ్రామానికి చేసే సేవలను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమ విజయవంతం చేయడానికి సహకరించిన సర్పంచ్, గ్రామస్తులకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం .సరిత కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి.వాసవి లత, ఎన్ఎస్ఎస్ మెంబర్స్ డి.మమతా, రాణి, కె.అనిత, ఉప సర్పంచ్ శాంతాబాయి, గ్రామ సెక్రెటరీ హరీష పాల్గొన్నారు

ఇక టీబీ కార్యక్రమం హెల్త్ అండ్ వెల్నెస్ నుంచే

- ఆస్పత్రిని సందర్శించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ ఉష్మ

నవతెలంగాణ-డిచ్‌పల్లి



డాక్టర్ ఉష్మతో డీఎంహెచ్‌వో, ఆస్పత్రి సిబ్బంది

ఇందల్ వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజషన్ కన్సల్టెంట్ డాక్టర్ ఉష్మ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించి ఇక నుండి టిబి కార్యక్రమం హెల్త్ అండ్ వెల్నెస్ నుండే జరుగుతుందని వివరించారు. సబ్ సెంటర్‌ల నుండే మందుల పంపిణి జరగాలని వాటి వివరాలను యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ టిబి విభాగం తెలంగాణ రాష్ట్రం లోనే మొదటి స్థానం లో ఎలాగైతే ఉన్నామో అలాగే అన్ని విభాగాల్లో కూడా మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. నిజామాబాద్ జిల్లా టిబి నియంత్రణ లో బంగారు పథకాన్ని సాధించినందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డిఎంహెచ్ఓ సుదర్శన్ డాక్టర్ ఉష్మని శాలువా తో సన్మానించారు. అంతకుముందు ఇందల్వాయి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమానికి తనిఖీ చేసి వివరాలను సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. రోజు శిబిరానికి ఎంతమంది వస్తున్నారు.. అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణీ, ఇతర వాటి వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలను అందజేస్తూ సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్, హెచ్ఓ శంకర్, పద్మ స్రవంతి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

విఠలేశ్వర ఆలయంలో మహిళా కార్పొరేషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని -యంచ విఠలేశ్వర ఆలయంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ ఆకుల లలిత శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొట్టాల లహరి ప్రవీణ్ ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి పురాతనమైన విఠలేశ్వర ఆలయ అభివద్ధికి తన వంతుగా కషి చేస్తానని, కొండపైన నుండి వీక్షిస్తే చుట్టూ పచ్చని పొలాలు గోదావరి నది చెరువుతో ప్రకతి రమణీయంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ ఉపాధ్యక్షులు గొల్ల లక్ష్మన్న, వార్డు సభ్యులు లాలు, బీఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్, వినోద్, దేవేందర్, లక్ష్మణ్ మరియు ఆలయ పూజారి పాల్గొన్నారు.

వీఆర్ఏ మండల అధ్యక్షుడిగా పెంటయ్య



మాట్లాడుతున్న వీఆర్ఏల మండల అధ్యక్షులు పెంటయ్య

నవతెలంగాణ-నవీపేట్

వీఆర్ఏల మండల అధ్యక్షుడిగా ఫతేనగర్ వీఆర్ఏ పెంటయ్యను శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా నరేష్, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా పండరి, కోశాధికారిగా ప్రభాకర్ ముఖ్య సలహాదారుడిగా రంజిత్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పెంటయ్య మీడియాతో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని ఇస్సపల్లి గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించారు. మాక్లూర్ మండలం డీకంపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ దేవన్న కుమారుడు కాళ్లగడ్డ రజనీకాంత్ (29) బైకుపై వెళ్తున్నాడు. ఎదురుగా వచ్చిన ఆలూరు కు చెందిన కారు ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో ఆయన అక్కడికక్కడే మరణించాడు. రజిని కాంత్‌కు భార్య, ఒకటవ తరగతి చదువుతున్న కుమారుడు, కూతురు ఉన్నారు.

దొంగతనానికి యత్నించిన యువకుడికి దేహశుద్ధి

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి అయ్యప్ప దేవాలయం, రేణుక ఎల్లమ్మ గుడి హుండీ తాళాలు ధ్వంసం చేసి దొంగతనానికి యత్నించిన యువకుడిని శుక్రవారం స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. కాగా గతంలో కూడా ఇటువంటి ప్రయత్నం చేసినట్టు స్థానికులు తెలిపారు. దీంతో ఆ యువకుడిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

జాతీయ రహదారిపై భారీ వాహనం బోల్తా

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ శివారులోని 63వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం భారీ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. జగిత్యాల జిల్లా నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న వాహనం చేపూరు శివారు మూలమలుపు వద్ద అదుపుతప్పి రహదారి పక్కన బోల్తా పడింది. ఈ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

హమాలీల డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలి

- మహాజనసభలో తీర్మానం

నవతెలంగాణ-మోపాల్/ఏర్గట్ల

హమాలీల డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలని మహాజనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండలంలోని బాడ్సి సొసైటీ పరిధిలో చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి అధ్యక్షతన మహాజనసభ శుక్రవారం నిర్వహించారు. వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, హమాలీ డబ్బులు ఇప్పటివరకు రాలేదని, వాటిని తిరిగి చెల్లించాలని కోరారు. తమ సంఘం పరిధిలో సరైన గోదాములు లేవని, మందుల నిల్వలకు గోదాములు కట్టించాలని సభ్యులు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా లక్ష రూపాయల లోపు రుణమాఫీని వెంటనే విడుదల చేయాలని, నిధులు లేటుగా విడుదల చేసినందున కనీసం వడ్డీ కూడా సరిపోవని అన్నారు.



మోపాల్ : మాట్లాడుతున్న సొసైటీ చర్మన్

యూరియా, ఇతర మందులు అందుబాటులో ఉంచుతున్నందుకు చైర్మన్ మోహన్ రెడ్డి, పాలకవర్గంకు సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల నుండి వరి కొనుగోలు చేపడతామని రైతులందరూ సొసైటీకి. హమాలీలకు సహకరించాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం తీసుకురావాలని, మద్దతు ధర పొందాలని చైర్మన్ సూచించారు. గ్రామాల్లో గోదాముల నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామని తెలిపారు. అనంతరం సహకార సొసైటీ సీఈఓ నర్సయ్య లావా లావాదేవీల వివరాలను మహాజనసభ దష్టికి తీసుకొని వచ్చి ఆమోదం పొందారు. రైతులు తీసుకున్న రుణాల బకాయిలు సకాలంలో చెల్లించి సంఘం అభివద్ధికి కషి చేయాలని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి కమల నరేష్ ఎంపీపీ కన్నిరాం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనివాసరావు గారు వైస్ ప్రెసిడెంట్ రాజా కిషన్ డైరెక్టర్ గొల్ల శ్రీనివాస్ తదితర రైతులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో..

ఏర్గట్ల: ఏర్గట్ల పీఏసీఎస్‌లో సంఘ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య అధ్యక్షతన సంఘ మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, సంఘ అభివద్ధికి పాటుపడాలని అన్నారు. రైతులకు యూరియా ఇతర మందులను సకాలంలో అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ సిగసారం గంగారాం, డైరెక్టర్లు బద్దం ప్రభాకర్, కొలిప్యాక శ్రీనివాస్, బద్దం హన్మాండ్లు, రేండ్ల రాజారెడ్డి, ఏఓ అబ్దుల్ మాలిక్, సంఘ సీఈఓ జక్కని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అటెండెన్స్ 9 లోపే అప్‌లోడ్ చేయాలి

నవతెలంగాణ-పిట్లం



పంచాయతీ సెక్రెటరీలు ఉదయం 9 గంటలలోపే అటెండెన్స్ ఫోటో గ్రూప్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీలు రోజువారి అటెండెన్స్‌లో భాగంగా వారి ఫోటోతో కూడిన అటెండెన్స్ ప్రభుత్వం సూచించిన సమయానుకూలంగా అప్లోడ్ చేయాలని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ బ్రహ్మం, ఏపీవో శివ, పంచాయతీ సెక్రటరీలు యాదగిరి, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-జుక్కల్



మండలంలోని కౌలాస్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించినట్టు హెచ్ఎం హీరాజాదవ్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు మాజీ ఎస్ఎంసీ చైర్మెన్ బొగ్గుల గంగాధర్ పెన్నులు, పరీక్ష ప్యాడులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం హీరాజాదవ్, ఎస్ఎంసీ చైర్మెన్ దత్తు, ఏఎంసీ డైరెక్టర్ శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-బిచ్కుంద


సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

జాతీయ సేవా పథకం యూనిట్ 2 ఆధ్వర్యంలో బిచ్కుంద మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మండలంలోని మాన్యాపూర్, సీతరంపల్లి గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఎనిమిది రోజులపాటు చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమానికి సహకరించిన సర్పంచులు గంగారెడ్డి, దాసరి రాములును కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రముఖర్జీ మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శులు, విద్యార్థులు ఉన్నారు.

కుసుమ, నువ్వుల పంటలు పరిశీలన


పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని దోంచంద, గుమ్మిర్యాల్ గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ కుసుమ, నువ్వుల పంటలను పరిశీలించారు. నువ్వుల పంటలో వడల తెగులు నివారణకు పంటకు నీరు కట్టిన తర్వాత కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును లీటర్ నీటికి 3 గ్రాముల చొప్పున మందును పిచికారి చేయాలన్నారు. అనంతరం టమాట, మిర్చి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ సోమ రాజారెడ్డి,ఉపసర్పంచ్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు గ్రామశాఖ అధ్యక్షులు నాగిరెడ్డి చంద్రశేఖర్, ఏఈఓ సాయిసచిన్, రైతులు ఏలూరి శ్రీనివాస్, లింగారెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష అట్టలు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పదవ తరగతి విద్యార్థులకు మైలురాయి లాంటిదని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంథని సర్పంచ్ లింబారెడ్డి పదోతరగతి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం జీవన్ రెడ్డి విజయ స్ఫూర్తి కార్యక్రమం ద్వారా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, ఇతర సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్యామలబాయి ,ఉపాధ్యాయ బృందం భూమేశ్వర్, నాగరాజు మల్కన్న, శివదాస్, మల్లేష్, వేణుగోపాల్, రాజేశ్వర్, విజయ కుమారి, ఉష, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల పట్ల భయం వీడాలి

- ఆర్డీఓ రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్


మాట్లాడుతున్న ఆర్డీఓ రాజేశ్వర్

పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడాలని బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలో విజయసాయి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరడానికి నైతిక విలువలతో కూడిన చదువు ముఖ్యమని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో కోటగిరి తహశీల్దార్ విఠల్, కరస్పాండెంట్ కృష్ణ మోహన్, మేనేజర్ చక్రవర్తి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని చాటే ఇఫ్తార్ విందు


ఇఫ్తార్‌విందులో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఇఫ్తార్ విందు మత సామరస్యాన్ని చాటుతుందని జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ మాజీ, ఎంపీటీసీ ఫోరం మాజీ కన్వీనర్ కంది మల్లేష్ తెలిపారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని జమీ మసీదులో ఎంపీటీసీ ఫోరం మాజీ కన్వీనర్ కంది మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైలారం సొసైటీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఇఫ్తార్ విందులో అన్ని కులాలు, మతాల వారిని కలుపుతూ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ మాట్లాడారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో జరుపుతున్నారని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజం మేలు కోరే వ్యక్తి పోచారం అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు వివిధ కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. పశువైద్య శిబిరంలో భాగంగా 33 పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు, 15 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 20 పశువులకు సాధారణ చికిత్సలు, 30 గొర్రెలకు చికిత్సలు నిర్వహించి మందులు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు నర్సింలు, పటేల్ సాయిలు, సర్పంచ్ అబ్దుల్ అలీ, పశు వైద్య అధికారి అర్చనరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికే.. సహకార సంఘాలు

- సహకార సంఘాల అధ్యక్షులు
- పలుచోట్ల సహకార సంఘాల మహాజన సభలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు పనిచేస్తున్నాయని సహకార సంఘాల అధ్యక్షులు తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పలు సహకార సంఘాల మహాజన సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.

బిచ్కుంద : జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే సహకారంతో రైస్‌మిల్ నిర్మాణం, షట్టర్ల నిర్మాణం చేపట్టి రైతులకు ఎరువులు సరఫరా చేసి రైతులు పండించిన పంటలు కొనుగోలు చేసి రైతు సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్షులు శ్రీహరి బాలాజీ అన్నారు. మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ప్రాంగణంలో 54వ మహాజన సభ నిర్వహించారు. ముందుగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జమ, ఖర్చులు, కొనుగోళ్ల ఇతరాత్రా వివరాలతో పాటు వార్షిక నివేదికలు సిబ్బంది చదివి వినిపించారు. అధ్యక్షులు శ్రీహరి బాలాజీ మాట్లాడుతూ.. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన శనగలను గ్రామాల్లోనే రైతుల వద్దకు వెళ్లి సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తున్నామని సొసైటీ ద్వారానే వరి కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభిస్తామన్నారు. సొసైటీ పరిధిలోని 13 గ్రామాలలో 250 మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి తీర్మానించగా 8 గ్రామ పంచాయతీల నుంచి గోదాముల నిర్మాణానికి స్థలం కేటాయించి తీర్మానాలు చేశారన్నారు. రైతు సహకార సంఘం ద్వారా 30 సంవత్సరాల క్రితం నిర్మించిన రైస్ మిల్లు శిథిలావస్థకు చేరుకోవడంతో నాలుగు టన్నుల సామర్థ్యంతో నూతన టెక్నాలజీ పరికరాలతో రైస్ మిల్ నిర్మాణానికి తీర్మానించినట్టు తెలిపారు. దీంతోపాటు రైతులు తీసుకున్న లక్షలోపు రుణాలను మాఫీ చేయాలని తీర్మానించి ప్రభుత్వానికి పంపడం జరిగింది అన్నారు. రైతులు తీసుకున్న 50వేల లోపు రుణాలు మాఫీ కాగా 200 మంది రైతులకు కోటి 20లక్షలు తిరిగి రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. ఎంపీపీ అశోక్ పటేల్ మాట్లాడుతూ రైతులు సకాలంలో పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలని, గతంలో అధ్యక్షులుగా పనిచేసిన వారు సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారు చూపిన బాటలోనే అధ్యక్షులు బాలాజీ సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం గోదాముల నిర్మాణానికి స్థలాలు కేటాయించిన సర్పంచులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతు సహకార సంఘం ఉపాధ్యక్షులు యాదవ్‌రావు, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు నాగనాథ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ పటేల్, డైరెక్టర్‌లు దర్పల్ సంజు, పోతుల అశోక్, చంద్రకాంత్ పటేల్, శంకర్ నాయక్, అబ్దుల్ ఖలీఫ్, శివరాజ్, మారుతి, గణపతి, సీఈఓ శ్రవణ్ కుమార్, సిబ్బంది సచిన్, సర్పంచులు కొట్టే శ్రీనివాస్, అరుణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.


బోధన్ : సాలూరాలో మాట్లాడుతున్న చైర్మెన్ అల్లె జనార్ధన్


ఎల్లారెడ్డి : వెల్లుట్లలో..


రెంజల్ : దూపల్లిలో మాట్లాడుతున్న చైర్మెన్ శేషుగారి భూమారెడ్డి

పెస్టిసైడ్స్ దుకాణం ఏర్పాటుకు తీర్మానం..

రెంజల్ : మండలంలోని దూపల్లి సొసైటీ ఆధ్వర్యంలో పెస్టిసైడ్స్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దూపల్లి సింగిల్ విండో చైర్మన్ శేషుగారి భూమారెడ్డి అధ్యక్షతన మహాజనసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. మిగిలిపోయిన గన్నీ బస్తాలను రైతులు తిరిగి ఇవ్వడం లేదని, దాంతో సొసైటీకి నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుంచి సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గత సీజన్లో 42 లక్షల రూపాయల కమీషన్ కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చిందని ఆయన అన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు పెండింగ్‌లో ఉన్నాయని, రైతులు బకాయిలను చెల్లిస్తే సొసైటీ అభివృద్ధికి తోడ్పడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల దీర్ఘకాలిక రుణాలను వసూలు చేయగా రూ.73 లక్షలు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పల్లె సాయిలు, ధనుర్ గంగాధర్, కూనపల్లి రాజిరెడ్డి, గైని గోపాల్ గంగారం, ఎం.సాయమ్మ జాదవ్ దేవిదాస్, కాశం సాయిలు, ఎన్.వరలక్ష్మి సీఈవో జీవన్‌రెడ్డి, స్థానిక రైతులు బాబన్న, లింగం యాదవ్, శ్రీనివాస్, సిబ్బంది లక్ష్మణ్, సాయిలు, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేయాలి..

ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేయాలని పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మండలంలోని నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్ అధ్యక్షతన మహాజన సభ జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని వారు తీర్మానం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో సీఈఓ రాందాస్ వార్షిక నివేదికను చదివి సభ్యులకు వినిపించారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ ఇమామ్ బేగ్ కోరారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఆకాష్, అబాన్ బేగ్, లాయర్ అలీ, బలరాం, ఎస్.కె.ఆఫీస్, మదారి, తంబాకు సాయిలు, సిబ్బంది శంకర్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను రైతు వేదికలో నిర్వహించారు. సమావేశానికి చైర్మెన్ వి.కమాలకర్‌రావు అధ్యక్షత వహించారు. సి.ఈ.ఓ విగ్నేష్ గౌడ్ సహకార సంఘం ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. సొసైటీకి శనగల కొనుగోలు కేంద్రం లేకున్నా.. మార్క్‌ఫెడ్ చైర్మెన్ మార గంగారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసినట్టు వివరించారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని సూచించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సొసైటీ లాభాల బాటలో ఉందని అన్నారు. దీర్ఘకాలిక రుణాలు చెల్లించిన బడాల రాజు ధర్మారావుపేట్, సాకలి బాలయ్య తిర్మన్‌పల్లిని పాలకవర్గం సన్మానించింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన సుధాకర్‌రెడ్డి భార్య నవనీతకు రూ.లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ సామల సంగవ్వ, సర్పంచ్‌లు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బడాల భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మహిపాల్ యాదవ్, డైరెక్టర్‌లు రైతులు పాల్గొన్నారు.

సాలూర సొసైటీ ద్వారా రైతులకు ఉత్తమ సేవలు..

బోధన్ : సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ అన్నారు. సొసైటీ ఆవరణలో చైర్మెన్ అల్లె జనార్ధన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి బస్వంత్ రావు జమ, ఖర్చులను రైతులకు చదవి వినిపించారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, బాసర శివకాంత్ పటేల్, ముట్టెన్ గంగారం, బి.దేవేందర్ పటేల్, బచ్చుసాయిలు, ఫత్తేపూర్ సర్పంచ్ అమీర్, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, శివాలయ చైర్మెన్ శంకర్ పటేల్, గ్రామపెద్దలు బి.సురేష్ పటేల్, గ్రామస్తులు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసమే వ్యవసాయ పరపతి సంఘం..

మద్నూర్ : రైతుల సంక్షేమం కోసమే వ్యవసాయ పరపతి సంఘం పనిచేస్తుందని మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ తెలిపారు. వ్యవసాయ పరపతి సంఘం 52వ మహాజనసభను సొసైటీ కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన జరిగింది. రైతులు రుణాల చెల్లింపు కోసం ఓటీఎస్ గడువును మరింత పెంచి రైతులకు సహకరించాలని కోరారు. విండో కార్యదర్శి జమ ఖర్చులను సభలో చదివి వినిపించారు. ఏఈఓ అనిల్ సింగిల్, విండో అధికారులు పాల్గొన్నారు.

వెల్లుట్ల సొసైటీలో మహాజనసభ..

ఎల్లారెడ్డి : మండలంలోని అజామాబాద్ గ్రామంలో ఉన్న వెల్లుట్ల సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు పటేల్ సాయిలు ఆధ్వర్యంలో మహాజనసభ నిర్వహించారు. ఆదాయ, వ్యయాలను కార్యదర్శి రాంచందర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. స్వల్పకాలిక రుణాలు సకాలంలో చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు, సర్పంచ్ చిరంజీవులు, గొట్టం సాయిలు, అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-బిచ్కుంద/మద్నూర్

బిచ్కుంద మండలంలోని కందర్‌పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ బసవేశ్వర విగ్రహాన్ని కాశి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు డాక్టర్ మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య మహాస్వామి, సోమలింగ శివచార్య స్వామీజీ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు మహాత్మ బసవేశ్వరుడు ఎంతగానో కృషి చేశారన్నారు. బసవేశ్వరుడు ఒక వర్గానికి ఒక జాతికి అంకితం కాదని ఆయన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని అడుగుజాడలో నడవాలని జగద్గురువు సూచించారు. జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ విలువైన జీవితాలను ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు బసవేశ్వరుడు చూపిన సన్మార్గంలో నడవాలని అన్నారు. చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, బిచ్కుంద మఠాధిపతి సోమలింగ శివాచార్య మహాస్వామిజి, కథగావ్ మఠాధిపతి మల్లికార్జున స్వామీజీ, కౌలాస్ మహారాజ్ మల్లికార్జున స్వామి, తములూరు మహారాజ్, మాజీ శాసనసభ్యులు గంగారం, సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప, ఎంపీపీ అశోక్ పటేల్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు నాగనాథ్ పటేల్, నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు బైక్ ర్యాలీతో బయలుదేరిన యువకులు..

మద్నూర్ : ఎంపీ బీబీ పాటిల్ కృషితో లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని బిచ్కుంద మండలంలోని కందర్‌పల్లి గ్రామంలో ఆవిష్కరించగా.. ఆ కార్యక్రమానికి మద్నూర్ మండలం నుంచి పెద్దఎత్తున యువకులు బైక్ ర్యాలీ ద్వారా తరలివెళ్లారు.


బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పలువురు

ఉత్కంఠగా కుస్తీ పోటీలు


బహుమతులతో మల్లయోధులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం శ్రీరామనవమి మర్నాడు కుస్తీ పోటీలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి మల్లయోధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గెలుపొందిన మల్లయోధులకు డబ్బులు, కడియాలు బహుకరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, సొసైటీ చైర్మన్ సాయికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూర్పు రాజు, ఎంపీటీసీ పత్తి శీను, కోఆప్షన్ నెంబర్ ముస్తఫా గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పశువైద్యుడు వినీత్ కుమార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మద్నూర్


పశువైద్యుడిని సన్మానిస్తున్న నాయకులు

డోంగ్లి మండల పశు వైద్యులు వినీత్‌కుమార్‌కు మేనూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువకులు కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించారు. గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ బాన్సువాడ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైనందుకు ఈ సన్మాన కార్యక్రమం చేపట్టినట్టు బీఆర్ఎస్ మద్నూర్ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్, మేనూర్ ఎంపీటీసీ సభ్యురాలు మందాకిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచి రామారావు తదితరులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్, గోపాలమిత్ర నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

నవతెలంగాణ-రెంజల్/వర్ని

అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవాలని సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాలుగో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడాపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తనిఖీ చేశారు.

వర్ని : మోస్రా మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు పోషక ఆహారంపై, చిరుధాన్యాలపై సూపర్వైజర్ మమత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీటీసీ మమత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీలకు రూ.10లక్షల పారితోషికం

నవతెలంగాణ-జుక్కల్

కామారెడ్డి జిల్లాలోని ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన వాటికి రాష్ట్ర ఐటీశాఖ మంత్రి రూ.పదిలక్షలు పంచాయతీరాజ్ శాఖ మంత్రితో పారితోషికం ప్రకటించారని కేమ్రాజ్ కల్లాలీ ఉత్తమ సర్పంచ్ రమేష్ రావ్ దేశాయి పేర్కొన్నారు. కేమ్రాజ్‌కల్లాలీ పచ్చదనం విభాగంలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. అందులో భాగంగానే జిల్లా ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌ను కలిశారు. అనంతరం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసినట్టు చెప్పారు.

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కామారెడ్డి జిల్లా స్పెషల్ డైరీని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే శుక్రవారం ఆవిష్కరించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ బాన్సువాడ డివిజన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ వినీత్ కుమార్ అలాగే డాక్టర్ బండి వార్ విజయ్ కలిసి వారితో ఆవిష్కరింపచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పరీక్షలంటే భయం వద్దు : ఎస్ఐ


హాల్ టికెట్‌లను పంపిణీ చేస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని పోటీ ప్రపంచంలో ముందుండి శ్రద్ధగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని క్రిష్టాజివాడి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్‌లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భూషణం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాలకిషన్ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ ప్లాంట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

ఆక్సిజన్ ప్లాంట్ పనులు త్వరగా పూర్తి చేయాలని జడ్పీటీసీ తిర్మల్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లవు శ్రీనివాస్, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా రాములోరి కల్యాణం



నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో గల శ్రీరామ మఠం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహెూత్సవాన్ని వేద పండితుల సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామస్తుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను అందజేశారు. శ్రీరామ పీఠాధిపతులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్, అన్న జయరాం మహారాజ్ లతోపాటు వేద పండితుల సమక్షంలో రాములోరి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. సాయంకాలం సీతారాముల విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించి అనంతరం విగ్రహ మూర్తులను మఠంలో ఏర్పాటు చేశారు.

పాత ఇల్లు దగ్ధం

రూ.15వేలు ఆస్తి నష్టం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామానికి చెందిన బుర్రి లక్ష్మయ్య పాత ఇల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 15వేల ఆస్తినష్టం వాటిల్లింది. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చేపలు పట్టే వల, కాండ్రిలు, పాత సైకిల్, విలువైన కలప దగ్ధమైనట్టు ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి విచ్చేసి పంచనామా జరిపి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు.

గంజాయి విక్రయిస్తున్న యువకులు అరెస్ట్

- తక్కువ ధరకు కొనుగోలు చేసి విక్రయం
- యువకులను అరెస్ట్ చేసి రిమాండ్ కోసం కోర్టుకు తరలింపు

నవతెలంగాణ-ఏర్గట్ల

తడపాకల్ శివారులోని రామాలయం వద్ద శుక్రవారం ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతూ పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. తడపాకల్ శివారులోని రామాలయం వద్ద ఇద్దరు యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. సిబ్బందితో అక్కడికి చేరుకోగా వారు పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకున్నారు. వారివద్ద నుండి 400 గ్రాముల ఎండుగంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు యువకుల్లో ఏ-1 పూసల వెంకటేష్ ఏ-2 గొడికె నవీన్ కోరుట్ల, జగిత్యాల్ జిల్లావారుగా గుర్తించారు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు సంపాదించాలనే ఆశతో నిర్మల్ జిల్లా నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి యువకులకు ఎక్కువ ధరకు అమ్ముతూ... డబ్బులు సంపాదిస్తున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వెంటనే తహసీల్దార్ జనార్దన్ కు సమాచారం అందించగా ఆయన వచ్చి పట్టుబడిన 400 గ్రాముల ఎండుగంజాయిని సీజ్ చేశారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కోసం కోర్టుకు పంపుతున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. యువకులను పట్టుకున్న ఎస్సై రాజును, ఏఎస్సై ఇస్మాయిల్, కానిస్టేబుల్ విజయ్, గంగాధర్, హెూంగార్డ్ జగదీష్‌ను భీంగల్ సిఐ వెంకటేశ్వర్లు అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డుపనులు ప్రారంభించిన సర్పంచ్, ఉపసర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని గుండూర్‌లో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ దేవిదాస్, ఉప సర్పంచ్ ఉమాటే ప్రకాష్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గను పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని మేడిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లెబోయిన నారాయణ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుమిత్ర శ్రీనివాస్, బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అజీమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి, బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు పిట్ల సురేష్, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు శబోద్దీన్, నారగౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయం ఎదుట కోలాటం


కోలాటం ఆడుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని కోలాటం నిర్వహించినట్టు ఆలయ కమిటీ చైర్మన్ పోతరాజు మదన్ తెలిపారు. గత నాలుగు తరాలుగా రెంజల్ మండల కేంద్రంలో కోలాటం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సైదులు, సిద్ధ ప్రభాకర్, కనేడి గంగాధర్, పోతరాజు ప్రభాకర్, కరికెళ్ళి గంగాధర్, రమేష్, గైని భూమేష్, శరత్ కుమార్, గంగాధర్, సుధాకర్, దత్తు, మధు, ఎల్లప్ప, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ (పాత గడి) ఆవరణలో చలివేంద్రం ప్రారంభించినట్టు నిర్వాహకులు పత్తి సంతోష్, బొడ్ల రాజులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ నవమి సందర్భంగా శుక్ర, శనివారాలలో నిర్వహించనున్న రథ మహెూత్సవం, కుస్తీ పోటీలను వీక్షించే ప్రజల దప్పికను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, జగదీష్, శశి, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ


హాల్‌టికెట్లు పంపిణీ చేస్తున్న నన్నేసాబ్

నవతెలంగాణ-వర్ని

మోస్రా మండలంలోని గోపూర్ హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు పాఠశాల చైర్మన్ నన్నేసాబ్ హాల్ టికెట్లను శుక్రవారం పంపిణీ చేశారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

ఆరోగ్యలక్ష్మితో తల్లీబిడ్డకు పౌష్టికాహారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు కేసీఆర్ సర్కార్ చేపట్టిన ఆరోగ్యలక్ష్మి పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలని జిల్లా పరిషత్ కోఆప్షన్‌మెంబర్ మజీద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ వాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిత్యం పప్పు, కూరగాయలు, ఆకుకూరలతో మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ అరిగే సాయిలు, సునీల్ రాథోడ్, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం


హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్తునూరు గ్రామంలో హైమాస్ట్ లైట్లను జడ్పీటీసీ కమిలి నరసింహులు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రధాన కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద జెడ్పీ నిధులు లక్ష రూపాయలతో లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అంతకుముందు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొలిపల్లి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రామచంద్రరావు, ఉప సర్పంచ్ శివ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, గ్రామ అధ్యక్షుడు గుడ్ల శ్రీకాంత్, రైతుబంధు అధ్యక్షుడు భూంరెడ్డి, సీనియర్ నాయకులు గాదరి అశోక్‌రెడ్డి, నాయకులు గోగునూరు బాలయ్య, మానంజి శ్రీకాంత్, పరమేష్, కరికాడ రాజు, వినోద్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ హన్మాండ్లు అన్నారు. శుక్రవారం బస్వాయిపల్లి గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు వివిధ శాఖల అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. సర్పంచ్ రెహన్ మాట్లాడుతూ.. కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ.. గ్రామాల్లో అంటరానితనం తదితర అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు, గ్రామస్తులు మసూద్, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ ఉమ్మడి జిల్లా సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బస్వాగార్డెన్‌లో సీపీఐ ఉమ్మడి జిల్లా సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ-సీపీఐ ఉమ్మడి జిల్లా నిజామాబాద్‌కు సంబంధించిన విస్తృత స్థాయి సమావేశం 1 ఏప్రిల్‌న బస్వాగార్డెన్, వినాయక్‌నగర్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్. కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ హాజరవుతున్నారని సీపీఐ జాతీయ పిలుపుమేరకు ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు బీజేపీ హటావో దేశ్‌కో బచావో కార్యక్రమాల జయప్రదం కోసం ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల ముఖ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు వై.ఓమయ్య, అడ్డుకే రాజేశ్వర్, రఘురాం పాల్గొన్నారు.

సీపీఆర్‌పై శిక్షణ


సీపీఆర్‌పై శిక్షణనిస్తున్న డాక్టర్ అజయ్‌పవార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి డాక్టర్ అజయ్ పవార్ పాల్గొని శిక్షణనిచ్చారు. గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ జరిగినప్పుడు వ్యక్తులను సీపీఆర్ ద్వారా వారిని ప్రమాదం నుండి కాపాడే విధానాన్ని ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి నేర్పించారు. తక్షణం స్పందిస్తే సీపీఆర్ విధానం ద్వారా గుండెపోటు, కార్డియాక్ అరెస్టు అయిన వారిని కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుప్రియ, ఆరోగ్య విస్తీర్ణ అధికారి సత్యనారాయణ, పీహెచ్ఎన్ మీరాబాయి, యాదమ్మ, పవన్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ఎన్ఎస్ఎస్ తోడ్పాటు

- టీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

పర్యావరణ పరిరక్షణకు ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలంగాణ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారం రోజులుగా కొనసాగుతున్న బోధన్ మిమ్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎడపల్లి కొత్త బస్టాండ్ వద్ద వాలంటీర్లు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా యాదవ్, సర్పంచ్ ఆకుల మాధవితో కలిసి పరిశీలించి విద్యార్థులకు సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్‌లో పాల్గొన్న ప్రతీ విద్యార్థి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. అదేవిధంగా కరస్పాండెంట్ శ్రీనివాసరాజు, ఎన్ఎస్ఎస్ క్యాంప్ కళాశాల కోఆర్డినేటర్లు అజయ్, పవన్‌లకు సర్పంచ్ ఆకుల మాధవి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న రజితయాదవ్

పసుపుబోర్డు పేరుతో రైతులను మోసం చేసిన ఎంపీ

- ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయి

నవతెలంగాణ-బోధన్

ఎంపీగా గెలిచిన 5రోజులలో నిజామాబాద్‌కు పసుపుబోర్డు తెస్తానని చెప్పి, కనీసం ప్రభుత్వానికి ప్రతిపాదన కూడా పంపని అసమర్థత ఎంపీ ధర్మపురి అర్వింద్ తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని బోధన్ ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేయాలని కనీసం ఎలాంటి ప్రతిపాదన రాలేదని బీఆర్ఎస్ ఎంపీలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి సమాధానంలో వెల్లడించారని అన్నారు. చేతగాని ఎంపీ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. బోధన్‌లో ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన తప్పుడు మాటల వీడియో క్లిప్పింగ్‌లను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అలాంటివి మానుకోవాలన్నారు. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి హైదరాబాద్‌లో 90 ఎకరాలు స్వాహా చేసినట్లు వీడియో బయటకు వచ్చిందని, దానిపై సమాధానం చెప్పాలన్నారు. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. తాను ఏఎంసీ చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మార్కెట్ కమిటీ ఆదాయం రూ.3.85 కోట్ల నుంచి 5.40 కోట్ల ఆదాయం సమకూర్చినట్టు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో రైతు నాయకులు నక్క లింగారెడ్డి, గుమ్ముల అశోక్ రెడ్డి, శంకర్‌గౌడ్, మధు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ రెన్యూవల్ డబ్బులు చెల్లింపు

నవతెలంగాణ-గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇన్సూరెన్స్ రెన్యూవల్ డబ్బులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి శుక్రవారం గాంధీ భవన్‌లో సంబంధిత బాధ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెంబర్‌షిప్‌లో భాగంగా ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఏడాది కార్యకర్తల ఇన్సూరెన్స్ డబ్బులను మొత్తం చెల్లించానని, గడువు ముగియడంతో మళ్లీ ఈ సంవత్సరానికి సంబంధించిన కార్యకర్తల ఇన్సూరెన్స్ రెన్యూవల్ డబ్బులు రూ.4,72,624 గాంధీభవన్లో ఇన్సూరెన్స్ సంబంధిత అధికారులకు అందజేసినట్టు వివరించారు.


ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

మార్క్స్ భవన్ హైదరాబాద్‌లో అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్,, రాష్ట్ర బాధ్యులు రంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,, కేంద్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడమే తప్ప రైతులకు సంక్షేమ పథకాలు అమలు జరిపే ది మేమే అన్నట్లు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారే తప్ప రైతుకు చేసిందేమీ లేదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని. రైతుకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతామని 2014 ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. ఎనిమిది సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుంది తప్ప పండించిన పంటకు ఎంఎస్‌పి మినిమం సపోర్ట్ ప్రైస్ గ్యారెంటీ చట్టం ఊసే లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని హామీనిచ్చి అమలు చేసింది లేదని ఎద్దేవా చేశారు. వడగళ్ళ వానలో రైతు లక్షలాది రూపాయలు నష్టపోతే పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసి గొప్పలు చెప్పుకోవడానికి సబబా అని ప్రశ్నించారు.. ప్రకృతి నష్టాలు, పంట నష్టం 33శాతం రైతు నష్టపోతే తప్ప నష్ట పరిహారం ఇవ్వరాదని ఉన్న నిబంధనలు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఆ నిబంధనలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ పంటల బీమా పథకం అమలు జరపక నాలుగైదు సంవత్సరాలు కావస్తుందన్నారు. కేంద్రంతెచ్చిన పంటల బీమా పథకం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందికరంగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం సొంతగా పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రీమియం కట్టి నష్టపోయిన వారికి వచ్చే విధంగా వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోడు భూముల సాగుదారులందరికీ పట్టాలు ఇస్తానని కుర్చీ వేసుకుని సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఒక పట్టాఇచ్చిందిలేదన్నారు. 2005 అటవీ చట్టాన్ని అమలుచేసి గిరిజనులు గిరిజన ఇతరులు అందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం కౌలు రైతులకు నేరుగా ముట్టే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సహాయ కార్యదర్శులు నందిరామయ్య, ఎం.భిక్షం, ఉపాధ్యక్షులు ఆవుల వెంకటేశ్వర్లు. ఎస్‌కే. గౌస్. సారాసురేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 30లక్షలు మంజూరు చేసి, సిమెంటు రోడ్లు నిర్మించినందుకు కాలనీ వాసులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డిల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. సర్పంచ్ సక్కారం అశోక్, గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో కాలనీ వాసులు, మహిళలు కాలనీలో కొత్త సీసీ రోడ్లను చూస్తూ సంబరపడుతూ ఆనందంతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డికు రుణపడి ఉంటామని తెలిపారు.

ఇందిరమ్మ కాలనీకి పెద్ద మొత్తంలో నిధులిచ్చి సహకరించినందుకు మంత్రి ప్రశాంత్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముఖేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు సాగర్, గణేష్, పోషన్న, నీలిమ, శారద, విజయ, లావణ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్, నాయకులు పాల్గొన్నారు.

ఐటీ హబ్ పనులను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా శుక్రవారం నిజామాబాద్ నగరంలో నిర్మించే ఐటి హబ్ పనులను పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన పనులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగర మేయర్‌తో పాటు కాంట్రాక్టర్లు అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోటస్ స్మార్ట్ పాఠశాలలో అవగాహన


విద్యార్థులకు ఫైలేరియా పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లోటస్ స్మార్ట్ పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫైలేరియా వ్యాధి నిర్ధారణ - నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి వారు ఐదు నుండి 8 సంవత్సరాలు విద్యార్థులకు ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఫైలేరియా వ్యాధి లక్షణాలు నివారణ చర్యల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ అంబికా పవార్, వైస్ ప్రిన్సిపాల్ పల్లవి రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జే రమేశ్ , మెడికల్ ఆఫీసర్ అజయ్, ఆసుపత్రి సిబ్బంది సాయన్న, సాయమ్మ, ప్రవీణ్, పండరి, ఆశ వర్కర్, బాలాజీ, పాల్గొన్నారు.